క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన

అశ్వారావుపేటరూరల్: మండలంలోని గోగుల పూడి, కన్నాయిగూడెం, రెడ్డిగూడెం, పాత రెడ్డిగూడెం, బండారుగుంపు, సుధ్దగోతుల గూడెం గ్రామాల్లోగల అంగన్‌వాడీ కేంద్రాలను స్థానిక సీడీపీఓ రోజారాణి సందర్శించారు. ఆయా కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారాన్ని, రికార్డులను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొండరెడ్ల గ్రామాల్లోగల కేంద్రాల పనితీరు, లబ్ధిదారులకు అందిస్తున్న పోషకాహారాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల కాలమ్ చేర్చాలి

భద్రాచలంఅర్బన్: తెలంగాణ రాష్ట్ర నూతన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల పేరుతో గ్రామ సభలు జరుపుతున్న దరఖాస్తు ఫారం లో పోడు భూములకు పట్టాలు, కొత్త రేషన్ కార్డుల ఇస్తామనే విధంగా కాలమ్‌లను ఏర్పాటు చేయాలని బీజేపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎంపీ మీడియం బాబూరావు కోరారు. శనివారం భద్రాచలం పట్టణంలో జిల్లా కమిటీ సున్నం గంగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ర వికుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు గొం నాగేశ్వరరావు, మడివి రమేష్, సోయం జోగారావు, పాయం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

వనభోజనాలు

దమ్మపేట: మండల కేంద్రంలోని దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం దమ్మపేట గ్రామ శివారులోని మల్లారంలోని వ్యవసాయ క్షేత్రంలో వనభోజనాలు నిర్వహించగా, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందంతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. విద్యార్థులకు క్రీడలతో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్న సమయంలో విద్యార్థులకు విందు భోజనాలని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉషా, మస్తాన్ వలీ, విద్యాకమిటీ చైర్మన్ పాకనాటి శ్రీను, కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, దాసరి గోపికృష్ణ, జెట్టి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అపోహలు వద్దు..

అశ్వాపురం: గతంలో రైతుబంధు, పింఛన్లు పొందుతున్న వారు ఎలాంటి అపోహలకు గురికావద్దని, పాత లబ్ధిదారులందరికీ యథావిధిగా పథకాలు వర్తిస్తాయని టీసీసీబీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తుక్కాని బ్రహ్మయ్య అన్నారు. శనివారం ఆయన అశ్వాపురంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. గతంలో పథకాలు లబ్ధిపొందిన వారు కొత్తగా అర్జులిస వారు మాత్రమే గ్రామ సభల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హులు అను గుర్తించి గ్యారంటీ పథకాలు అమలు చేస్తారన్నారు. ప్రభుత్వంపై కొందరు అసవసర విమర్శలు చేస్తూ ప్రజలను గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజలు ఎవరి మాయమాటలు నమ్మవద్దన్నారు.

ఉచిత కంటి పరీక్షలు

దమ్మపేట: మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఉచిత కంటి పరీక్షలను నిర్వహించారు. శనివారం దమ్మపేట గ్రామంలో శరత్ మాక్సివిజన్ కంటి ఆస్పత్రి, ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని భూపతిరాజు సమక్షంలో ప్రారంభించారు. 70 మందికి ఉచిత కంటి పరీక్షలను నిర్వహించారు. తీవ్రమైన కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు శ్రీనివాస్, వృధ్వీ, రవికుమార్, అనిల్, విశ్రాంత ఉద్యోగులు అజయ్‌కుమార్, సాంబయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విక్రమ్ సంస్మరణ దినోత్సవం

బూర్గంపాడు: జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో శాస్త్ర విజ్ఞానాన్ని మానవ సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకునేందుకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ విక్రమ్ అంబాలాల్ సారాభాయి అని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల తిరుపతిరావు అన్నారు. లక్ష్మీపురంలోని జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలో శనివారం అంతరిక్ష పితామహుడు డాక్టర్ విక్రమ్ అంబాలాల్ సారాభాయి 52వ సంస్మరణ సభను నిర్వహించారు. కార్యక్రమంలో కందుల వీరభద్రం, స్వరూప, సురేష్, నవ్య, నర్సింహారావు, రాము, కామేశ్వరరావు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ సదస్సు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణ కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో ప్రైవేటు కళాశాలలో సదస్సు నిర్వహించారు. సంఘం డివిజన్ నాయకురాలు అంజుమ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. ప్రైవేటు విద్యాసంస్థల వారు అధ్యా, అదుపు లేని ఫీజులతో వసూలు చేస్తున్నారని అన్నారు. నాయకులు కల్యాణ్, సుధీర్, ఇషాంత్, సాయి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రేడియోనే మార్గం.. మాధ్యమం

- ఏజెన్సీలో కేబుల్, డిష్ కనెక్షన్‌లకు దూరం..
- రేడియోనే ఆదివాసీల సమాచార సాధనం

చర్ల/చర్లరూరల్: ఒకప్పుడు ఎటువంటి సమాచారం తెలుసుకోవాలన్నా.. పాటలు వినాలన్నా.. సమయం తెలుసుకోవాలన్నా.. రేడియో ఒక ముఖ్య భూమిక పోషించేది. అప్పుడు రేడియో ఉండడమే గొప్పగా భావించేవారు. ఉదయం వార్తలు మొదలు కొని సాయంత్రం వరకు కూడా వార్తలు, వ్యవసాయ సమాచారంతో పాటు.. సినిమా పాటలు.. ఇలా అనేక విషయాల కోసం నాడు రేడియోని వినియోగించారు. కాల క్రమేణా మారుతున్న కాలానికి అనుగుణంగా రేడియో దూరమౌతూ వచ్చింది. ఆ స్థానంలో టెలివిజన్, మొబైల్స్, ఇంటర్నెట్‌లు వచ్చాయి. కానీ ఏజెన్సీ అటవీ ప్రాంతాల్లో నివసించే కొందరు ఆదివాసీలు నేటికీ సమాచార సాధనాలుగా రేడియోనే వినియోగిస్తున్నారు.

ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతమైన చర్ల మండలంలోని అనేక గ్రామాల్లో ఇంకా రేడియోలనే వినియోగిస్తున్నారు. సరైన రహదారులు కూడా లేని అనేక ఆదివాసీ గ్రామాల్లో టీవీలకు కేబుల్ కనెక్షన్ సర్వీసులు, డీటీహెచ్ సెటాప్‌లు అసలే ఉండవు. విద్యుత్ లైన్లు కూడా వేయడానికి అవకాశం లేని ఈ ప్రాంతాల్లో సోలార్ ప్యానళ్ల ద్వారా విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సమాచార మార్గంగా రేడియో తప్పా వేరే అవకాశం లేదు. ఈ రేడియోనే అటవీ ప్రాంతంలో ఆదివాసులు అనేక రకాలుగా వినియోగించుకుంటున్నారు. ముఖ్యంగా అక్కడ జీవించే వారు వాతావరణాన్ని తెలుసుకుంటారు. దానినిబట్టి వ్యవసాయ, ఇతర పనులను కొనసాగిస్తారు. ఇలా కొంతమేరకు ఇక్కడ రేడియోలకు డిమాండ్ ఉండడంతో ఎక్కడా లేని విధంగా ఆదివారం చర్లలో జరిగే వారాంతపు సంతలో పలు పక్కల గ్రామాల ప్రజల కోసం రేడియోలు అమ్ముతున్నారు. అయితే నేటి తరంలో ఉన్న యువతకు అసలు రేడియో అంటే ఏంటో తెలియకపోవడం కొసమెరుపు.


ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ఎర్రంపాడు గ్రామంలో రేడియో వింటున్న ఓ ఆదివాసీ..

రేడియోతో ప్రపంచం దగ్గర..

సమాజానికి దూరంగా బతుకుతున్న మాకు ఇంటర్నెట్, టెలివిజన్ వంటివేమీ తెలియవు. అవి మా ప్రాంతానికి చేరడానికి ఇంకెంత కాలం పడుతుందో తెలీదు. మాకు బయట ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలిపేది రేడియో ఒక్కటే. అదే మా ముంగిట ప్రపంచాన్ని ఉంచుతోంది. అన్ని తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడింది.

– మడకం ఇడమయ్య, వీరాపురం, చర్ల మండలం

టీవీ మా పల్లెల్లో లేదు

మా ప్రాంతానికి సెల్‌ఫోన్ సిగ్నల్ ఉండదు. అటువంటిది కేబుల్ టీవీ సిగ్నల్ ఎక్కడ నుంచి వస్తుంది. డీటీహెచ్‌లు వంటివి వస్తున్నప్పటికీ వాటిని మా పల్లెలకు ప్రమోట్ చేసే వారు రావడం లేదు. టీడీ హెచ్, టీవీ కలిపి కొనాలంటే కనీసం రూ.10 వేల నుంచి రూ.13 వేలు అవుతాయి. అంత వెచ్చించి కొనే ఆర్థిక పరిస్థితి కూడా మాకు లేదు.

– రవ్వా నంగయ్య, కొండెవాయి, చర్ల మండలం

రాజీమార్గమే రాజమార్గం

మణుగూరురూరల్: రాజీ మార్గమే రాజమార్గమని మణుగూరు ఫస్ట్‌క్లాస్ జ్యుడిషియల్ కోర్ట్ మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మణుగూరు కోర్ట్ ఆవరణలో మండల లీగల్ ఎయిడ్ సెల్ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కక్షిదారులు జాతీయ లోకఅదాలత్ ద్వారా రాజీ చేసుకుని కేసులు కొట్టి వేయించుకుని ప్రశాంత జీవనం గడపాలన్నారు. చిన్న చిన్న విషయాలకు పోలీస్‌స్టేషన్, కోర్ట్ వరకు రాకుండా రాజీ చేసుకుని అమూల్యమైన సమయాన్ని, నగదును వృధా కాకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, న్యాయవాదులు చిర్రవి, నరేశ్వరరావు, సావిత్రి, పద్మావతి, రామ్మోహనరావు, శైలజ, సంధ్య, లావణ్య, వాసవి, సోంభాస్కర్, రాము, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

1,790 కేసులు పరిష్కారం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం జ్యుడిషియల్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. రాజీ కేసులు–50, జరిమానా కేసులు–100, సమ్మరీ ట్రయల్ కేసులు–1585, మైంటెనెన్సు కేసు –1, బీఎస్సెన్నెల్ కేసులు–54తో కలిపి మొత్తం అన్ని రకాల కేసులు 1,790 సెటిల్ అయినట్లు అధికారులు తెలిపారు. సుమారు రూ.3 లక్షలు వసూలు అయినట్లు వెల్లడించారు. లోక్ అదాలత్‌లో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె. నవీన్ కుమార్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబ దుర్గా భాయ్, లోక్ అదాలత్ మెంబర్ ఎమ్‌వీ.రమణ, లాయర్లు, భద్రాచలం టౌన్ సీఐ నాగరాజు రెడ్డి, చర్ల సీఐ రాజవర్మ, ఎస్బీఐ అండ్ కెన్ నర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.


మణుగూరురూరల్: మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు


భద్రాచలంఅర్బన్: లోక్ అదాలత్ నిర్వహిస్తున్న న్యాయాధికారులు

భట్టికి వినతుల వెల్లువ

మణుగూరురూరల్: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలపై స్పందించాలని కోరుతూ ఇఫ్టూ ఆధ్వర్యంలో బీటీపీఎస్ సందర్శనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీఎల్‌కేఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌డీ.నాసర్‌పాషా మాట్లాడారు. కార్యక్రమంలో ఇఫ్టూ ఏరియా అధ్యక్షుడు మంగీలాల్, శివరామకృష్ణ, సుధాకర్, పి.ప్రసాద్, బిట్టిబాబు, సంజీవరావు, నాగేశ్వరరావు, గురుమూర్తి పాల్గొన్నారు.

విద్యుత్ కార్మిక సంఘం..

విద్యుత్ ఉద్యోగులందరికీ జీపీఎఫ్ అమలు చేయాలని కోరుతూ కార్మిక సంఘం–1535 ఆధ్వర్యంలో బీటీపీఎస్ సందర్శనకు వచ్చిన రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ వజీర్, ప్రధాన కార్యదర్శి డి.రాధాకృష్ణ, జెన్‌కో అధ్యక్షుడు పి.రాములు మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ బీటీపీఎస్ రీజియన్ అధ్యక్షుడు వి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రామచందర్, రాష్ట్ర నాయకులు ఎం శ్రీధర్, అంబాల శ్రీను, వెంకటేశ్వర్లు, సిద్ధుల హుస్సేన్, వెంకటరమణ, అనిల్, శ్రీహరి, గోపీ, రవిచంద్ర, వీరబాబు, మహిళా నాయకులు సునీత,రమణ తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య పాఠశాల పనులు పరిశీలన


ఏకలవ్య పాఠశాల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్

దుమ్ముగూడెం: ఏకలవ్య పాఠశాల నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టి ఈ ఏడాది విద్యాసంవత్సరం నాటికి అందుబాటులోకి తేవాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కాంట్రాక్టర్‌కు సూచించారు. శనివారం సీతారామపురం గ్రామంలోని పాఠశాలను సందర్శించి పిల్లలతో కొద్దిసేపు స్నేహ పూర్వకంగా మాట్లాడి అందరూ మంచిగా చదువుకోవాలని పిల్లలకు సూచనలు చేశారు. విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్నం భోజనం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి పాఠశాల పనులను వేగంతం చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నే సత్యనారాయణ మూర్తి, నాయకులు దామెర్ల శ్రీనివాసరావు, మోతుకూరి శ్రీకాంత్, కొత్త మల్లేష్, పొడియం సుబ్బారావు, భాదర్ పాషా, బొల్లోజు రవి, బొల్లోజు పవన్, ఆజీమ్ కుమ్మరికుంట ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చర్ల: మండలంలోని సింగసముద్రంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులైన ఇర్పా గణేష్ కుటుంబానికి మీకోసం మేమున్నాం సహాయక కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కమిటీ చైర్మన్ నీలి ప్రకాష్ సభ్యులు జవ్వాది సతీష్‌కుమార్, దొడ్డా ప్రభుదాస్, గాదె హేమంత్, దొడ్డి సూరిబాబు, ఇర్పా పవన్ తదితరులు బాధిత కుటుంబానికి రూ.5 నగదు, దుస్తులు, నిత్యావసర వస్తువులను అందజేశారు.

పరామర్శ

చర్ల: ఇటీవల గుండెపోటుతో హఠాత్మరణం చెందిన ఉద్యమ నాయకుడు లంకా వెంకట్ కుటుంబాన్ని ఐక్య తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర కమిటీ పరామర్శించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారుతీ రత్నాకర్, జిల్లా అధ్యక్షులు చిప్పా రాంప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కమిటీ సభ్యులు వసపర్తి శ్రీనివాసరావులు లంకా వెంకట్ భార్య పిల్లలకు సంతాపాన్ని తెలిపారు. అన్ని విధాల అండగా ఉంటామన్నారు.

ఆదివాసీలకు రగ్గుల పంపిణీ


ములకలపల్లి: వలస ఆదివాసీలకు దుప్పట్లు అందజేస్తున్న సీఐ వినయ్

బూర్గంపాడు: మండల పరిధిలోని ఇరవెండి గుంపు, చింతకుంట వలస ఆదివాసీ గ్రామాలలోని గొత్తికోయ కుటుంబాలకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రగ్గులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చేతన ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెనిగళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో రామచంద్రాపురం సర్పంచ్ కాకా ఆళోక్, ఉపాధ్యాయుడు తుర్కా శ్రీనివాసరెడ్డి,ఉదయ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: మండలపరిధిలోని కొమరంభీంనగర్ గ్రామస్తులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. పాల్వంచ సీఐ వినయ్, ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెనిగళ్ల వెంకటేశ్వర రావు చేతుల మీదుగా వీటిని వలస ఆదివాసీలకు అందజేశారు. ఎస్సై రాజమౌళి, పాల్వంచ ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, ఉదయ్ పాల్గొన్నారు.

నూతన కమిటీల ఎన్నిక

ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ కమిటీ..

మణుగూరురూరల్: పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) పదో మండల మహాసభ జరిగింది. అనంతరం జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి మున్నాలక్ష్మీ కుమారి ఆధ్వర్యంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మండల అధ్యక్షురాలిగా ఎం.సరమ్మక్క, కార్యదర్శిగా నాగెల్లి నిర్మల, గౌరవ అధ్యక్షురాలిగా పాయం లక్ష్మి, ఉపాధ్యక్షులుగా జరుపుల వీరమ్మ, లింగమ్మ కళావతి, ఉపాధ్యక్షురాలుగా బొల్లి నరసమ్మ, కొడిమల్ల సుజాత, సహాయ కార్యదర్శులుగా యనముల నాగమణి, బొల్లి నరసమ్మ, కోశాధికారిగా జగ్గు విజయలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా కావ్యరెడ్డి,లత, బి.ప్రియ,దుర్గ, వరలక్ష్మి, దాసరి కాంతి, ప్రమీల లను ఎన్నుకున్నారు.

వాసవీ క్లబ్..

భద్రాచలంఅర్బన్: 2024 సంవత్సరానికి గానూ వాసవి క్లబ్ భద్రాచలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులుగా తోకల నాగేశ్వరరావు, అద్దంకి శ్రీనివాస మూర్తి, బొడ్డు శివ తేజలు ఎన్నికయ్యారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దారుగుళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కంభంపాటి సురేష్ కుమార్, జోన్ చైర్మన్ రేపాక శ్రీనివాస్, క్లబ్ మాజీ అధ్యక్షుడు బండారు కృష్ణయ్య, బచ్చు సాగర్, నాళ్ల సాయిచంద్, శ్రీరామ్ సునీల్, టి.లీలా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన రోశిరెడ్డి


మంత్రి పొన్నంను సత్కరిస్తున్న రోశిరెడ్డి

భద్రాచలంఅర్బన్: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థాన మాజీ సభ్యుడు యడమకంటి రోశిరెడ్డి శనివారం హైదరాబాద్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రులను రోశిరెడ్డి శాలువాతో సత్కరించి, భద్రాద్రి రాముడి మెమెంటోను, ప్రసాదాన్ని అందించారు. సమయం చూసుకుని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానాన్ని సందర్శించాలని మంత్రులను కోరినట్లు రోశిరెడ్డి తెలిపారు.

న్యూడెమోక్రసీలో చేరిక

బూర్గంపాడు: సారపాకలో సీపీఐ(ఎంఎల్) డెమోక్రసీ చంద్రన్న వర్గానికి చెందిన 40 కుటుంబాలు శనివారం మాత్యసంస్థ న్యూడెమోక్రసీలో చేరాయి. చంద్రన్న వర్గానికి చెందిన ముత్యాల సత్యనారాయణ ఆధ్వర్యంలో వీరంతా న్యూడెమోక్రసీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ నాయకులు జక్కుల రాంబాబు, వైఎస్ రెడ్డి, రవి, లక్ష్మణ్, భీముడు, అలివేలు,శ్రావణి, పద్మ, కాంతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


అశ్వాపురం: ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే పాయం, బ్రహ్మయ్య

మణుగూరురూరల్: తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రజాపాలనతో అర్హులైన లబ్ధిదారులకు గ్యారంటీ పథకాలు అందేందుకు కృషి చేస్తున్నామన్నారు. పథకాలు ఇప్పిస్తా మంటూ ఎవరైనా మధ్యవర్తిత్వం చేస్తే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రెసిడింగ్ అధికారి ఉమామహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఏఈ సత్యనారాయణ, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

అశ్వాపురం: అసెంబ్లీ ఎన్నికలకు ముందు మణుగూరులో రాహుల్‌గాంధీ పర్యటనకు వెళ్తూ మండల పరిధిలోని కట్యాలపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జగ్గారం గ్రామానికి చెందిన సోడె వెంకటేశ్వర్లు కుటుంబానికి శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరులోని తన నివాసంలో రూ.5 లక్షలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. క్షతగాత్రులు 17 మందికి రూ.4 లక్షలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో టీసీసీబీ డైరెక్టర్ తుక్కాని బ్రహ్మయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత, జగ్గారం ఉపసర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ముత్తినేని శ్రీనివాసరావు, మదినేని రాంబాబు, బొబ్బాల నాగేశ్వరరావు, పాతియం అనిల్, వలబోజు మురళీకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన

అన్నపురెడ్డిపల్లి: ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రభుత్వం అందిస్తున్న అభయహస్తం గ్యారంటీ పథకాలకు దరఖాస్తులు స్వీకరించే ముందే ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సూచించారు. శనివారం మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. పెంట్లం, గుంపెన గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసే దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వ తీరులో ప్రతి యువతకు ప్రభుత్వ పథకాల్ని అందించేలా ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కొత్తగూడెం డీసీసీ రెహమాన్, తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీఓ అన్నపూర్ణ,ఎంపీటీసీ బొగ్గం సీతామహాలక్ష్మి, సర్పంచ్ సువర్ణ రాణి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వనమా గాంధీ, నాయకులు వేముల రమణ,పర్సా వెంకటేశ్వర్లు, బాణావత్ భీమదు, మడివి నాగేంద్రబాబు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని ములకపాడు, పైడిగూడెం, కొత్త దంతెనం, అంజుబాక, చిన్నబండిరేవు, తూరుబాక గ్రామ పంచాయతీల్లో శనివారం మూడో రోజు ప్రజాపాలన కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సందర్శించి దరఖాస్తుల స్వీకరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి పథకాలు అందే విధంగా అధికారులు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, టీం లీడర్లు తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ ముత్యాలరావు, ఎంఈఓ సున్నం సమ్మయ్య, ఏఓ నవీన్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాము, పంచాయతీరాజ్ ఏఈ శ్రీరామ్, ఎస్ఐలు కేశవరావు, గణేష్, ఎంపీటీసీలు, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: మండలవ్యాప్తంగా ప్రజాపాలన గ్రామసభలు కొనసాగుతున్నాయి. శనివారం తిమ్మంపేట, పొగళ్లపల్లి, గుండాలపాడు, మాదారం గ్రామపంచాయతీ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన గ్రామసభల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, ఆయా జీపీల సర్పంచ్‌లు గోరి లక్ష్మి, ఒగ్గెల రమణ, కారం కుమారి, వాడె నాగరాజులు పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని నారంవారిగూడెం కాలనీ, గుర్రాల చెరువు, కొత్త మామిళ్లవారిగూడెం, మల్లాయిగూడెం, ఖమ్మంపాటిగూడెం గ్రామ పంచాయతీల్లో శనివారం గ్రామసభలను నిర్వహించారు. ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, సర్పంచ్‌లు నారం రాధ, కంపాల దుర్గయ్య, మడియం నాగమణి, నారం రాజశేఖర్, కుంజా గంగా భవాని, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీఓ జి.శ్రీనివాసరావు, ఎంపీఓ సీతారామరాజు, ఏవో నవీన్, ఏఈ కేవీపీ కృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చండ్రుగొండ: మండలంలోని సీతాయిగూడెం, మద్దుకూరు, బెండాలపాడు గ్రామాల్లో శనివారం ప్రజాపాలన గ్రామసభలు కొనసాగాయి. మద్దుకూరు గ్రామసభల్లో ఎంపీడీఓ రేవతి, ఎంపీటీసీ బొర్రా లలిత, సర్పంచ్ ఉపేందర్ బాబు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, గృహలక్ష్మి, గ్యాస్ కనెక్షన్లపై దరఖాస్తులు అధికంగా వచ్చాయి. కాంగ్రెస్ మండల నాయకులు భోజ్యానాయక్, సోపపల్లి శేఖర్, కృష్ణారెడ్డి, నర్సిమారావు రమణ, దారం గోవిందరెడ్డి, బి సురేష్‌లు మాట్లాడారు.

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామ పంచాయతీలో శనివారం ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వీరన్న మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, ఎంపీడీఓ వరప్రసాద్, ఏఓ సాయికుమార్, ఎస్ఐ రోజ్ సురేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్, ఎంపీఓ శ్రీనివాస్, ఆర్ఐలు రాజేశ్వరరావు, నాగమణి, సర్పంచ్ కృష్ణవేణి, కార్యదర్శి జ్యోతి, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు, వీఏఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారుల పర్యవేక్షణ

దమ్మపేట: మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామంలో జరుగుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని అప్పారావుపేట, జమేదారుబంజర్, గణేష్‌పాడు, శ్రీరాంపురం, పార్కలగండి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో ప్రజాపాలన ఇన్‌చార్జ్ ఎంఈఓ వీరస లక్ష్మి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఆలస్యంగా అందిన దరఖాస్తులు

చర్లరూరల్: ప్రజాపాలన కార్యక్రమం చర్ల మండలంలోని పులిగుండాల, పెద్దిపల్లి గ్రామాల్లో శనివారం నిర్వహించారు. కాగా, ప్రజాపాలన జరిగే గ్రామాలకు ముందురోజు దరఖాస్తులను అందించాల్సి ఉండగా.. ఒక్కడి ప్రజలకు ప్రజాపాలన జరిగే రోజే దరఖాస్తులను అందించారు. దీంతో పులిగుండాల, బక్కచింతలపాడు, కొండెవాయి గ్రామాల ప్రజలు దరఖాస్తులను నింపేందుకు ఇబ్బందిపడ్డారు.

దీంతో ప్రజాపాలన సదస్సుకు బందుబస్తు కోసం వచ్చిన చర్ల సీఐ బి.రాజగోపాల్, ఇతర పోలీస్ సిబ్బంది పెన్నులిచ్చి దరఖాస్తులను నింపారు. పులిగుండాల ప్రజాపాలన సదస్సుకు అగ్రికల్చర్ ఆఫీసర్ పి.శివరాంప్రసాద్, పెద్దిపల్లి ప్రజాపాలన సదస్సుకు ఎంపీడీఓ జి.రవీంద్ర ప్రసాద్ టీమ్ లీడర్లుగా వ్యవహరించారు.


అన్నపురెడ్డిపల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ


చర్లరూరల్: పులిగుండాలలో ప్రజల దరఖాస్తులు పూరిస్తున్న చర్ల సీఐ రాజగోపాల్, సిబ్బంది


అశ్వాపురం: మల్లెలమడుగులో కేంద్రాన్ని పరిశీలిస్తున్న వీరన్న, తహసీల్దార్ నరేష్